keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
సోమవారం 06, మార్చి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# తెలంగాణలో కేసీఆర్‌ను గద్దె దించడమే లక్ష్యం..

- పాలేరు ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంచలన వ్యాఖ్యలు
- సీతారామ ప్రాజెక్టు నీళ్లతో పాలేరు ప్రజల కాళ్లు ఎప్పుడు కడుగుతారు
- తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కోట్లు అప్పులు
- ప్రాణ త్యాగాలు చేసిన విద్యార్థుల ఆత్మ ఘోషిస్తుంది

## రాబోయే ఎన్నికల్లో శీనన్న జెండా.. ఎజెండా ఇదే..



(తిరుమలాయపాలెం-కెరటం న్యూస్) :

**జెండా ఏదైనా ఎజెండా** ఒకటేనని తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడం... ఖమ్మం జిల్లాలో ఉన్న అధికార ఎమ్మెల్యేలను ఓడగొట్టడమే లక్ష్యమని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన వేలాది మంది ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రం సుమారు ఐదు లక్షల కోట్ల రూపాయలు అప్పుల్లో కూరు కుందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మనిషి పై 1,35,000 అప్పు ఉందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో భారీ ప్రాజెక్టు సీతారామ ప్రాజెక్టుగా చెప్పుకుంటున్న అధికార పార్టీ ప్రాజెక్టు నీళ్లతో పాలేరు ప్రజల కాళ్లు మిగతా 2లో..



---

## అట్టహాసంగా టీఎన్జీవోస్ మహిళా ఉద్యోగుల క్రీడలు ప్రారంభం

పోటీలను ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ ఎన్.మధుసూధన్



2 లో



## అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్షలు ప్రశాంతం



అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్

2 లో

# తెలంగాణలో కేసీఆర్‌ను గద్దె దించడమే లక్ష్యం..

(మొదటిపేజీ తరువాయి..)

ఎప్పుడు కడుగుతారో చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభల్లోనూ అసెంబ్లీ సాక్షిగా చేసిన వాగ్దానాలు అమలు కాలేదన్నారు. కేసీఆర్ ని కేటీఆర్ ను నమ్మి టిఆర్ఎస్ లో చేరాను ఆ తర్వాత వారి చేష్టాలు నన్ను ఇబ్బందులకు గురిచేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే దానికి సమాధానం చెబుతారని, కేసీఆర్ మాయ మాటలు ప్రజలు నమ్మరన్నారు. రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల కురుక్షేత్రంలో అధికార పార్టీని మట్టి కరిపించడమే శీనన్న టీం లక్ష్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు



తీసుకున్న వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తానని రెండోసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఇంతవరకు ఐదు లక్షల మందికి రుణమాఫీ చేశారని ఇంకా 31 లక్షల మంది చేయాల్సి ఉందని అన్నారు. ఇంకా ఎన్నికలకు ఏడు నెలల సమయం ఉందని ఎప్పుడు రుణమాఫీ చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మద్దినేని బేబీ స్వర్ణకుమారి, మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, రామ సహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, డాక్టర్ కోట రాంబాబు, విజయ బాయి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, నెల్లూరి భద్రయ్య, బజ్జూరి వెంకట్ రెడ్డి, కొడాలి గోవిందరావు, చెరువు స్వర్ణ, అజ్మీరా అశోక్, మద్ది కిషోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, రవీంద్రబాబు, జీవన్ రెడ్డి, శివ సాగర్, దుబ్బాకుల వెంకటేశ్వర్లు, ఎన్ వి శేషు, కొప్పుల చంద్రశేఖర్, కార్పొరేటర్ దొడ్డా నగేష్, పీఎస్ఆర్ యువజన విభాగం అధ్యక్షుడు మొగిలిశెట్టి నరేష్, యువనేత గోపి తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్షలు ప్రశాంతం..

(ఖమ్మం-కెరటం న్యూస్): జిల్లాలో ఆదివారం టీఎస్ పిఎస్సి ద్వారా చేపట్టిన అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ అన్నారు. ఆదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్షల నిర్వహణను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణకు జిల్లాలో 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలకు 6,049 మంది అభ్యర్థులు వ్రాయాల్సివుండగా, ఉదయం పూట 4,696 మంది (77.63%), మధ్యాహ్నం 4,679 మంది (77.35%) అభ్యర్థులు పరీక్షలకు హాజరైనట్లు అదనపు కలెక్టర్ అన్నారు.

# అట్టహాసంగా టీఎన్జీవోస్ మహిళా ఉద్యోగుల క్రీడలు ప్రారంభం





(ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్) :

మార్చి 8 న జరిగె అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకుని ఈ నెల 5 నుంచి 8వరకు జరిగే క్రీడా,సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్, ఆర్.వి.ఎస్.సాగర్‌ల నేతృత్వంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శాబాసు జ్యోతి,స్వప్న ఆధ్వర్యం లో ఆదివారం ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియం లో మహిళా ఉద్యోగులకు నిర్వహించిన క్రీడలను జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్.మధుసూధన్ జ్యోతి ప్రజ్వలన చేసిన తర్వాత, జెండా ఊపి క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్.మధుసూధన్ మహిళా ఉద్యోగుల క్రీడలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి సందర్భాన్ని విన్నూత్నంగా నిర్వహిస్తున్న జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ గారు ఉద్యోగుల సమస్యల పట్ల వారి పక్షాన నిలబడటమే కాకుండా ఉద్యోగుల్లో ఐక్యతను చాటేందుకు దోహదపడే క్రీడాపోటీలను నిర్వహించడం పట్ల అఫ్జల్ హసన్ గారిని అడిషనల్ కలెక్టర్ అభినందించారు. సంవత్సర కాలమంతా తీవ్ర పని ఒత్తిడితో ఉండే మహిళ మణులకు ఈ ఆటలపోటీలు ఆట విడుపును ఇస్తాయని తెలిపారు.క్రీడలు మహిళలకు నూతనోత్తేజంతో పాటుగా మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. మహిళా ఉద్యోగులు క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ క్రీడా సాంస్కృతిక పోటీలలో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.

మొదటిరోజు రన్నింగ్ కబడ్డీ, టెన్నికాయిట్, స్కిప్పింగ్, టగ్ అఫ్ వార్, లెమన్ స్పూన్ ,పోటీలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ సుంచు వీరనారాయణ, ట్రెజరర్ భాగం పవన్, టౌన్ అధ్యక్షులు షేక్.నాగుల్ మీరా, జిల్లా మరియు టౌన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీలు బుద్దా రామకృష్ణ, ఆర్.ఎన్.ప్రసాద్, రఘునాధపాలెం ఫోరమ్ ప్రెసిడెంట్ సాయి శిరణ్మయి, ఫోరమ్స్ అధ్యక్ష, కార్యదర్శులు మెడికల్ అండ్ హెల్త్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.రమేష్ బాబు, ఐ. వెంకటేశ్వర్లు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎండీ. వలి, ట్రెజరర్ జి.పురుషోత్తంరెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు జి.ఎస్.ప్రసాద రావు, బి.నగేష్,మున్సిపల్ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు పి.లోకేష్, విజయ్ కె.శ్రీనివాస్, జి.శ్రీనివాస్,ల్యాండ్ రికార్డ్ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.లక్ష్మణ్, మురళి మోహన్, ఉమెన్ డేవేలప్మెంట్ మరియు చైల్డ్ వెల్ఫేయిర్ అధ్యక్ష, కార్యదర్శులు కె.రవి,బి.శివ రామకృష్ణ,ట్రెజరర్ టి.ప్రభావతి, మార్కెట్ కమిటీ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు తాడేపల్లి కిరణ్ కుమార్,ఇ. నరేష్ కుమార్, ట్రెజరర్ ఎండీ. హిమయత్ హుస్సేన్,కోపరేటివ్ ఫోరమ్ అధ్యక్షురాలు కె.శ్రీదేవి,వేటర్నిటీ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు ఆర్.ఎస్. జీవన్ బాబు,డి.వి.సత్యనారాయణ,హాస్టల్ వెల్ఫేయిర్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.రుక్మరావు, ఎన్.నాగేశ్వరరావు, అగ్రికల్చరల్ ఫోరమ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ. చంద్రశేఖర్, ఏ.బంగారయ్య, ఆడిట్ ఫోరమ్ నుంచి జనరల్ సెక్రెటరీ పబ్బరాజు జ్వాల నరసిం హారావు, ఏఎన్ ఎమ్స్, పిహెచ్ ఎన్ఎస్ ఫోరమ్ అధ్యక్ష, కార్యద ర్శులు డి.గీత, యం.విజయ, వైద్య విధాన పరిషత్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు పిరంగి శ్రీనివాసరావు, ఎస్. డి.హాబీబ్, ఇరిగేషన్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు యం.వెంకట్, సిహెచ్. నాగేశ్వరరావు, ఎంప్లాయిమెంట్, ట్రైనింగ్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు టి.వెంకటేశ్వర్లు,కె.స్వరూప,గ్రంథాలయ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు కె.వి.ఎస్.ఎల్.ఎన్.రాజు, ఎండీ ఇమామ్, కాలేజ్ ఎడ్యుకేషన్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు గులాం అఫ్జల్,ఎ. నరేష్,ఫారెస్ట్ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు కె.చంద్రశేఖర్ రావు, కె.అనిల్ కుమార్, ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు జి.విజయ్,కె. రాము, ఇరిగేషన్ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు ఎండీ. మహమ్మద్ ఆలీ, జి.నరేష్,పోలీస్ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.జానకిరామ్, జె.భాస్కర్ రెడ్డి,ట్రెజరర్ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, వై.శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# కులం చెబితేనే ఎరువుల విక్రయం

**కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ అనాలోచిత నిర్ణయం : ఏఐకేఎస్ జాతీయ కమిటీ సభ్యులు బొంతు రాంబాబు**




**వైరా, కెరటం న్యూస్**

సబ్సిడీ ఎరువులు కావాలంటే కులాన్ని నమోదు చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ఇచ్చింది. ఎరువుల రాయితీలు పొందడానికి ఎరువుల దుకాణాల్లో పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) మెషీన్లను ప్రవేశపెట్టి.. తప్పనిసరి 'కులం' నమోదు చేయాలనే కేంద్రం ఆదేశం రైతులను ఆగ్రహానికి గురి చేస్తున్నది. ఇది మధ్యతరగతి, పేద రైతుల సబ్సిడీలపై ప్రభావం చూపుతుందని ఏఐకేఎస్ జాతీయ కమిటీ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు, ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ రైతులకు అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయం ప్రభుత్వ, ప్రయివేట్ రిటైల్ అవుట్‌లెట్‌లలో అమర్చబడిన పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) పరికరాలతో చేయబడుతుంది. ఆధార్ కార్డులు, కేసీసీ, ఓటర్ ఐడీలతో లబ్దిదారులను గుర్తిస్తారు. దేశవ్యాప్తంగా దాదాపు 2.60 లక్షల పీఓఎస్ పరికరాలను ఇన్‌స్టాల్ చేశారు. "కొనుగోలుదారుల కేటగిరీలో కొత్త అప్‌డేట్ ప్రకారం.. రాయితీ పొందడానికి పీఓఎస్ లో 'సేల్ టు ఫార్మర్' ఎంట్రీ కింద రైతుల కుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలి. కుల ఎంపికలుగా జనరల్, ఇతర వెనుకబడిన తరగతి (ఓబీసీ), షెడ్యూల్డ్ కులం (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగ (ఎస్టీ)లు పేర్కొంది. ఎరువుల విక్రయ సమయంలో వాటిలో ఒకదాన్ని ఎంచుకోవడం తప్పనిసరి" అని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫెర్టిలైజర్స్ జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఎరువుల దుకాణాల్లోని పాయింట్ ఆఫ్ సేల్ (ఓపీఓపిఎస్) మెషీన్‌ల వద్ద కులానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించాలనే నిర్ణయాన్ని ఏఐకేఎస్ దేశవ్యాప్తంగా వ్యతిరేకిస్తున్నది అన్నారు. ఎరువుల రాయితీని పొందడం కోసం పాయింట్ ఆఫ్ సేల్ (ఓపీఎస్) మెషీన్ల వద్ద తప్పనిసరిగా కుల వర్గాన్ని నమోదు చేయాలనే ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం అనాలోచితమని పేర్కొన్నారు. ఈ తిరోగమన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖను డిమాండ్ చేశారు. రైతులు తమ కుల వివరాలను నమోదు చేయాలని కోరారనీ, అయితే కుల, మతాలకు అతీతంగా ప్రజలు వ్యవసాయం చేస్తున్నారనీ, ఎరువులు కొనడానికి ఈ వివరాల సేకరణ పూర్తిగా అనవసరమనీ, బయోమెట్రిక్ వాడకం తరచుగా మినహాయింపు కోసం ఒక సాధనంగా మారుతుందని విమర్శించారు. ప్రస్తుతం ఎరువుల సబ్సిడీల విధానం నుంచి డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) స్కీమ్‌కి మారే దిశగా మోడీ ప్రభుత్వం ఎరువుల విక్రయానికి ఆధార్‌తో అనుసంధానించబడిన పీఓఎస్ మెషీన్‌ల తప్పనిసరి వినియోగాన్ని ప్రవేశపెట్టిందని ఆరోపించారు. ఎరువుల విక్రయం కోసం ఓపీఎస్ యంత్రాలను ఉపయోగించడం, ఎరువుల సబ్సిడీలను డీబీటీకి మార్చే ప్రయత్నాలను ఏఐకేఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. వంటగ్యాస్ సబ్సిడీలను డీబీటీకి మార్చిన అనుభవం ఉందనీ, డీబీటీ సబ్సిడీ పథకాలు సబ్సిడీలను పూర్తిగా ఉపసంహరించుకునే ఎత్తుగడ తప్ప మరొకటి కాదని తేలిందని స్పష్టం చేశారు. వ్యవసాయంలో డీబీటీ పథకాలు భూమి రికార్డులతో అనుసంధానించబడి, భూమిలేని, కౌలు రైతులను సబ్సిడీల ప్రయోజనం నుంచి మినహాయించాయని తెలిపారు. ఎరువుల సబ్సిడీ ధరలను తగ్గించాలనీ, ప్రభుత్వం నియంత్రిత ధరలకు తగినన్ని ఎరువులు సరఫరా చేయాలని కోరారు. రైతులు తెచ్చిన ఒత్తిడితో ఎరువుల ధరలు పెరగకుండా రెండేండ్లుగా నియంత్రించగలి గినప్పటికీ... వాటి సరఫరా భారీగా తగ్గిందని గుర్తుచేశారు. దీంతో రైతులకు కావాల్సినన్ని ఎరువులు అందుబాటులో లేకపోవటంతో బ్లాక్ మార్కెటింగ్ జోరుగా సాగుతున్నదని తెలిపారు. కులం సమాచారాన్ని సేకరించేందుకు తీసుకున్న ఈ తిరోగమన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐకేఎస్ డిమాండ్ చేస్తోందని అన్నారు. ప్రభుత్వం ఆధార్-సీడ్ పిఒఎస్ మిషన్ల తప్పనిసరి వినియోగాన్ని ఉపసంహరించుకోవాలనీ, రైతులకు తగినన్ని ఎరువులు నియంత్రిత ధరలకు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, రైతు సంఘం నాయకులు తోట నాగేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## రిపోర్టర్ ప్రవీణ్ కుమార్ ను పరామర్శించిన కందాళ విజయమ్మ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ఖమ్మం పట్టణం లోని కిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న తిరుమలాయపాలేం మండల సూర్య దినపత్రిక రిపోర్టర్ ప్రవీణ్ కుమార్ ను పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి కందాళ విజయమ్మ ఆదివారం పరామర్శించారు. ఇ సందర్భంగా రిపోర్టర్ ప్రవీణ్ కుమార్ కుటుంబ సభ్యులకు రూ. 30,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. పాలేరు శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ ఆర్థిక సాయానికి రిపోర్టర్ ప్రవీణ్ కుమార్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం తరపున చావా శివరామ కృష్ణ, హాస్పిటల్ సిబ్బంది నరేష్ తదితరులు ఉన్నారు.

## ఆర్పీఐ,పార్టీ, నాగాలాండ్ అసెంబ్లీ, ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థుల విజయంపై, హర్షం వ్యక్తం చేసిన, ఆర్.పి.ఐ పార్టీ ఉమ్మడి ఖమ్మం నల్గొండ జిల్లా కమిటీలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఆర్ పి ఐ పార్టీ వ్యవస్థాపకులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు 1956 సంవత్సరంలో స్థాపించిన ఆర్పిఐ పార్టీని,బలోపేతం చేస్తూ, అంచెలు అంచెలుగా, దేశవ్యాప్తంగా విస్తరింపజేస్తున్న, ఆర్పిఐ పార్టీ,(అ) జాతీయ అధ్యక్షులు కేంద్ర న్యాయశాఖ సాధికారిక, మంత్రివర్యులు శ్రీ రాందాస్ అత్వాలే గారి సారాధ్యంలో, ఇటీవల నాగాలాండ్ రాష్ట్రంలో జరిగిన, అసెంబ్లీ ఎన్నికల్లో, ఆర్.పి.ఐ పార్టీ, ఇద్దరు,అసెంబ్లీ, అభ్యర్థుల ఘన విజయం పట్ల, ఆర్.పి.ఐ పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లాల ఇన్చార్జి నకరికంటి సంజీవరావు గారు, మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి స్థాపించిన, ఆర్పిఐ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో గడపగడపకు, విస్తరింపజేయాలని, వ్యక్తపరుస్తూ,హర్షం వ్యక్తం చేస్తూ, మిఠాయిలు పంచుతూ, పలువురు నాయకులతో ఆనందాన్ని పంచుకున్నారు, ఈ కార్యక్రమంలో, ఆర్ పి ఐ పార్టీ నాయకులు, భీష్మారావు ,శ్రీకాంత్, జానీ, భాష, గౌస్, సొందు. వెంకన్న, రామకృష్ణ, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కరపత్రాల పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం పార్లమెంటు అబ్జర్వర్ కూరపాటి**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 2 ,3 ,4 ,49 డివిజన్లో తెలుగుదేశంపార్టీ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు ఆదివారం కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ అబ్జర్వర్ కూరపాటి వెంకటేశ్వర్లు, ఖమ్మం నగర కోఆర్డినేటర్ వడ్డెంవిజయ్, ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది, వారు మాట్లాడుతూ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క కార్యకర్తను కలిసి సభ్యత్వాలు చేర్పించి మన పార్టీకి పూర్వ వైభవం తేవడానికి అందరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. అనంతరం మూడో డివిజన్ అధ్యక్షులు మద్దినేని రవి, గత నాలుగు నెలలుగా అనారోగ్యం తో భాదపడుతున్న అతని ఇంటికి వెళ్లి పరామర్శించడం



జరిగింది, ప్రస్తుతం ఆ డివిజన్ బాధ్యతలను మీగడ రామారావు, కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ కోఆర్డినేటర్లు గుండెపిన్ని నాగేశ్వరావు, మునగపాటి సంపత్, బాబు, కామ అనిత,,కృష్ణమాచారి, రామాచారి,చాగంటి శ్రీకాంత్,కాంతాల లింగయ్య, ఎండి కదీర్, గుత్తా హరిబాబు. తదితరులు పాల్గొన్నారు. గుడిపూడి నాగేశ్వరావు, చింతనిప్పు నాగేశ్వరావు, లావణ్య ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**ముదిగొండ, కెరటం న్యూస్**

ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో పలు కుటుంబాలను సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన తమ్మారపు వేణు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంభానికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. అనారోగ్యం తో బాధపడుతున్న సట్టు వెంకటేశ్వర్లు ను పరామర్శించి ఆయన ఆరోగ్యం గురుంచి అడిగి తెలుసుకున్నారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న బాణాపురం డీలర్ వెంకటేశ్వర్లు ను పరామర్శించి ఆయన ఆరోగ్యం గురుంచి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, టీ పీసీసీ సభ్యులు సభ్యులు రాయల నాగేశ్వరరావు, బాలాజీ నాయక్, మాజీ జెడ్పీటీసీ పసుపులేటి దేవేంద్రమ్ గారు,బుల్లెట్ బాబు గారు,ప్రచార కమిటీ చైర్మన్ మట్టా రవీందర్ రెడ్డి గారు,బి బ్లాక్ అధ్యక్షుడు కదిమళ్ళ వీరబాబు,బీసీ సెల్ అధ్యక్షుడు పళ్ళపాటి కృష్ణ,%ం౩% సెల్ అధ్యక్షుడు చెరుకుపల్లి రాంబాబు, జోన్ ఇంచార్జ్ మల్లెల అజయ్,పిల్లోట్ల రాఘవ, నాయకులు ఉన్నారు.





# నిరుద్యోగ కోరల్లో యువత

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పోటు ప్రసాద్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పాలకుల వైఖరితో ప్రభుత్వ విద్యావ్యవస్థ సంక్షోభంలోకి కూరుకుపోయిందని పాలకులే ప్రైవేటు, కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు పోటు ప్రసాద్ ఆరోపించారు. ప్రభుత్వ విద్యను క్రమేపి నిర్వీర్యం చేసి పేద, మధ్యతరగతి ప్రజలకు విద్యను దూరం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పోటు ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలోని ఫెడరల్ సూత్రాలకు భిన్నంగా ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా బిజెపి నూతన జాతీయ విద్యా విధానాన్ని తెరమీదకి తెచ్చిందన్నారు. 21వ శతాబ్దంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో సమాజం పురోగమిస్తున్న క్రమంలో మధ్యయుగం నాటి చాందస వాదాన్ని పాఠ్యాంశాలుగా చేసేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని ప్రసాద్ ఆరోపించారు. మతం, కులం ద్వారా లబ్ది పొందాలనుకునే బిజెపి దానిని విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే నేర్పించే




కుట్రకు పాల్పడుతుందన్నారు. ప్రైవేటు విద్యా వ్యవస్థకు పాలకులు శ్రీరామ రక్షగా నిలబడుతున్నారని క్రమేపి ప్రభుత్వం విద్య నుంచి వైదొలగేందుకు ప్రయత్నిస్తుందని ఆయన తెలిపారు. యుజిసి రద్దు మొదలు ప్రతి విషయంలోను ప్రభుత్వ విద్యా వ్యతిరేక వైఖరి స్పష్టమవుతుందన్నారు. ఇప్పుడు విద్యా, వైద్యం లాభసాటి వ్యాపారాలు గా మారాయని ప్రసాద్ ఆరోపించారు. ఓ దశాబ్ద కాలం తర్వాత ప్రభుత్వ విద్య కనపడదని ఇప్పటికే ప్రాథమిక స్థాయిలో పాఠశాలల కుదింపు లేదా ఎత్తివేత ప్రారంభమైందన్నారు. విద్య విషయంలో బిజెపి, బిఆర్ఎస్ దొందూ దొందేనని నాణ్యమైన విద్యను అందించడంలో విఫలమ య్యాయన్నా రు. దేశ వ్యాప్తంగా విద్యా రంగంలోని ఖాళీలను పూర్తి చేయకుండా బోధన ఎలా సాధ్యమవుతుందని ప్రసాద్ ప్రశ్నించారు. ప్రభుత్వ విధానాలపై పోరాటాలు చేసి ప్రభుత్వ విద్యా పరిరక్షణకు ఏఐఎస్ఎఫ్ ముందు వరుసలో నిలబడాలని అందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. విద్యార్థి పోరాటాలే ప్రభుత్వ గతిని మార్చ గలవని ఆయన స్పష్టం చేశారు. ఈ కౌన్సిల్ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, ఏఐఎస్ఎఫ్ నాయకులు రావి శివరామకృష్ణ, ఎస్ఎ స్టాలిన్ ప్రసంగించగా కౌన్సిల్ సమావే శంలో రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, రాష్ట్ర సమితి సభ్యులు ఇటికాల రామకృష్ణ, రెహ్మాన్, బరిగల వెంకటేష్, క్రాంతి, రఘురాం, లెనిన్, రాజు, నాగజ్యోతి, జిల్లా నాయకులు మడుపల్లి లక్ష్మణ్, సంతోష్, మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు. కౌన్సిల్ సమావేశంలో ప్రజానా ట్యమండలి కళాకారుడు రాము అలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి.

# ఆధ్యాంతం ఆత్మీయం పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

మండలంలోని రాజేశ్వరపురం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1986- 87 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఆధ్యాంతం ఆత్మీయంగా కొనసాగింది. చిన్ననాటి మిత్రులంతా 36 ఏళ్ల తర్వాత తాము విద్యనభ్యసించిన పాఠశాలలోనే ఒకే వేదికపైకి రావడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఒకే కుటుంబ సభ్యుల మాదిరిగా కలిసి చదువుకున్న రోజులను వారి జ్ఞాపకాలను మరోసారి గుర్తు చేసుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులంతా సహపంక్తి భోజనాలు చేసి తమకు విద్యాదానం చేసిన నాటి గురువు వెంకటేశ్వరరావును శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కులాలు, మతాల ప్రాతిపదికన మనుగడ సాగిస్తున్న నేటి సమాజంలో లౌకికత్వాన్ని, మతసామరస్యాన్ని ప్రతిబింబించేలా అనేక కులాలు, మతాలకు చెందిన విద్యార్థులంతా మూడు దశాబ్దాల తర్వాత కూడా అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ల భావనతో సమ్మేళనాన్ని జరుపుకోవడం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరు విద్యలో రాణించడం ద్వారానే మంచి సమాజాన్ని నిర్మించగలరని తద్వారా భావితరాల భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అడపాల రామారావు, సత్యనారాయణరెడ్డి, త్రిలోక్, బాలాజీ, సత్యవతి, జ్యోతి, జగదీష్, గాంధీ, భద్రయ్య, వెంకటేశ్వరచారి తదితరులు పాల్గొన్నారు.

# క్రమబద్ధీకరణ పేరుతో హాస్టల్స్ వీలీనం విరమించుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.ప్రవీణ్

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని హాస్టల్ కమిటీ సమావేశంలో పాల్గొని జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెబినేట్ సబ్ కమిటి 50 మంది కంటే తక్కువ విద్యార్థులు ఉన్న హస్టల్స్ దగ్గరలోని హస్టల్స్ లో వీలీనం చేయడం లేదా పోస్ట్ మెట్రిక్ హస్టల్స్ గా మార్చాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ ఆలోచన విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పేద విద్యార్థులు ప్రధానంగా గ్రామీణ, ఆదివాసీ, దళిత విద్యార్థుల విద్యాభివృద్ధికి పట్టుకోమ్మలుగా హస్టల్స్ ఉన్నాయి. విద్యార్థులను దగ్గరలో ఉన్న హైస్కూల్స్ నుండి హస్టల్స్ లో చేర్పించాల్సిన భాద్యత ప్రభుత్వానిది కానీ వారికి మెరుగైన సదుపాయాలు,మెస్ కాస్మోటిక్ ఛార్జీలను ప్రభుత్వం పెంచకుండా నిధులు ఇవ్వకుండా వాటిని నిర్వీర్యం చేసే



ప్రయత్నం ప్రభుత్వం చేస్తోంది. వాటీని అభివృద్ధి పర్చకుండా వీలీనం పేరుతో, క్రమ బద్ధీకరణ పేరుతో మూసివేసే కుట్రలు చేయడం దుర్మార్గపు చర్య తక్షణమే నిధులు మంజూరు చేసి హస్టల్స్ సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం వలన ఈ రోజు జిల్లా వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో చదువుకునేటువంటి పేద మధ్యతరగతి విద్యా ర్థులు చదువులకు దూరమయ్యే అవకాశం ఉం దని ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన అన్నారు లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాగిణి,శ్రావ్య నిఖిత, భవితశ్రీ, ప్రవళిక భ ాను, రమ్య, అంజలి, నవ్య శరీఫా పాల్గొన్నారు.

# ఆదివాసీ మహిళలను విశిక్షణారహితంగా కొట్టిన భద్రాచలం సిఐని వెంటనే సస్పెండ్ చేయాలి



### ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్

**కెరటం న్యూస్ మార్చి 5 దుమ్ముగూడెం :**

కోర్టు ఆర్డర్లు పేరుతో ఆదివాసులను ఆదివాసి మహిళలను విచక్షణ రహితంగా తీవ్రంగా కొట్టి గాయపరిచిన భద్రాచలం సిఐ నాగిరెడ్డి తీరును ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు మల్లు దొర తీవ్రంగా ఖండించారు భద్రాచలంలో ఆదివారం ఏర్పాటైన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ తక్షణమే సీఐ నాగరాజు రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు శుక్రవారం భద్రాచలం శివారు రాజుపేట పరిసర ప్రాంతాలలో ఆదివాసి గిరిజనులు వేసుకున్న గుడిసెలను భారీ యంత్రాలతో కూల్చివేసి తగలబెట్టారని దీంతో గుడిసెలు వేసుకున్న కొంతమంది ఆదివాసి మహిళలు రోడ్డెక్కి ధర్నా చేస్తుంటే ధర్నా ను శాంతింప చేయ వలసిన భద్రాచలం సిఐ వ్యక్తిగత కక్ష కట్టి ఆదివాసి మహిళలపై బూటు కాలుతో తన్నడంతో ప్రస్తుతం ఆ మహిళ కోమాకు వెళ్లిందని భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో చికిత్స పొందుతుందని ఆయన తెలిపారు ఏజెన్సీ చట్టాల కాపాడటంలో మాత్రం కోర్టు ఆర్డర్లు పనిచేయవు కానీ గిరిజనేతర్ల అక్రమాలకు మాత్రం కొమ్ముకాసేందుకు పనికిమాలిన ఆర్డర్ లు కొందరు అక్రమ గిరిజనేతల్ని కాపాడేందుకు పనికి వస్తాయని విమర్శించారు పోలీసులు రెవెన్యూ శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే ఏజెన్సీ చట్టాలంటే ఈ శాఖల అధికారులకు సిబ్బందికి ఎంత శ్రద్ధ ఉందో అర్థం అవుతుందని అన్నారు ఇది పోలీసుల పాలన ?లేక ఏజెన్సీ ప్రజా ప్రతినిధుల పాలనా? అని ఆయన ప్రశ్నించారు సివిల్ మేటర్ లో పోలిస్ ల ప్రమేయం ఏంటని కనీసం ఆడవారు అని చూడకుండా భాద్యత గల ఉద్యోగం చేస్తూ అక్రమార్కుల ఇస్తున్న సొమ్ముకు ఆశపడి రౌడీ లాగా గుండాల్లాగా వ్యవహరిస్తున్న పోలీసు యంత్రాంగం తక్షణమే సిఐ రెవెన్యూ అధికారి శ్రీనివాస్ యాదవ్ పై అట్రాసిటీ కేసు నమోదు చేసి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో నాయకులు చంటి కోడి నాగేశ్ వీరేష్ జలగం శ్రీనివాస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు

# పంటలు ఎండిపోతే ఊరుకునేది లేదు

### రైతు సంఘం నేత దొండపాటి రమేష్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



నాగార్జునసాగర్ కింద సాగు చేసుకున్న మొక్కజొన్న మిర్చి వగేరా రైతుల పంటలకు పంట చేతికొచ్చే వరకు సాగర్ జలాలు ఇవ్వాలని రైతుల పంటలు ఎండిపోతే ఊరుకునేది లేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఆదివారం నాడు కొణిజర్ల లో ఓ ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూలక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు వేసుకుంటే ఎన్ ఎస్ పి అధికారులు వారబందీ పేరుతో పంటలను ఎండిపోయే విధంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు తక్షణమే రైతుల పంటలు కాపాడేందుకు పంటలు చివర వరకు సాగర్ జలాలు ఇవ్వాలని వారు వ్యక్తం చేశారు వీరితోపాటు తెలంగాణ రాష్ట్ర వైద్య సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు తొండు సోమయ్య గుణగంటి లక్ష్మీనారాయణ బండారుపల్లి భాస్కర్ రావు మద్దినేని నరసరావు తదితరులు పాల్గొన్నారు

# టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జర్నలిస్టులకు అండగా ఉంటుంది

## సత్తుపల్లి డివిజన్ మొదటి సమావేశంలో జిల్లా నాయకులు తోట కిరణ్, అజయ్



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

టీయూడబ్ల్యూజే టి జే ఆఫ్ సత్తుపల్లి డివిజన్ ఆధ్వర్యంలో మొదటి సమావేశం చెరుకుపల్లి సత్యమ్మ గుడి వద్ద నిర్వహించారు. సత్తుపల్లి డివిజన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు జమ్ముల రాజేష్ రెడ్డి బొల్లిపోగు సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి తోట కిరణ్ జిల్లా నేషనల్ కౌన్సిల్ మెంబర్ సభ్యులు అజయ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తోట కిరణ్ మాట్లాడుతూ. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు కొరకు వారికి తోడుగా అండగా టీయూడబ్ల్యూ టి జేఎఫ్ ఉంటుందని అన్నారు. ఆపదలో ఉన్న జర్నలిస్టులు ఆదుకోవడానికి ఎల్లప్పుడూ వారికి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. టీయూడబ్ల్యూజే సంఘం మరింత బలపేతంగా చేయుటకు తల్లాడ కల్లూరు పెనుబల్లి సత్తుపల్లి మండలాలకు చెందిన బాధ్యులు కృషి చేయాలని తెలిపారు. టీయూడబ్ల్యూజే నేషనల్ కౌన్సిల్ బాధ్యులు అజయ్ మాట్లాడుతూ జర్నలిస్టులు అందరూ ఐక్యంగా పనిచేయాలని సంఘం యొక్క కార్యక్రమాలు నెలలో రెండుసార్లు ఆయా మండలాల పరిధిలో చేసి అక్కడ ఉన్న సమస్యలు మండల బాధ్యుల వద్దకు తీసుకొని రావాలని తెలిపారు. హెల్త్ కార్డులు విషయంలో సందేహాలు ఉంటే వారి పేర్లు వివరాలు డివిజన్ బాధ్యులకు తెలియజేయాలని అన్నారు. సత్తుపల్లి డివిజన్ కార్యవర్గం హాజరైన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు రామిశెట్టి రమేష్ నర్రా అరుణ్ ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శులు రామిశెట్టి రమేష్ నర్రా అరుణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు రామారావు కోశాధికారి పురేటి శ్రీనివాసరావు సత్తుపల్లి ఉపాధ్యక్షులు నారాయణ (సాక్షి - తల్లాడు) బొల్లం రామారావు (వెలుగు - కల్లూరు) ఆసోట్ వెంకటేశ్వరరావు(వేంసూరుసహాయకార్యదర్శులు జయరాజు (వెలుగు - తల్లాడు )ఈదుల రమేష్ (మన తెలంగాణ - సత్తుపల్లి) బోర్ర కోటేశ్వర రావు(సాక్షి - పెనుబల్లి) గోపి - (సాక్షి - వేంసూరు) ప్రచార కార్యదర్శులు బత్రా శ్రీనివాస్ (బెస్ట్ న్యూస్).లంకా రాజేష్ (పవర్ డే).ఉమా బండారు( క్యాపిటల్ ఇన్ఫర్మేషన్) కార్యవర్గ సభ్యులు కాగితం రామారావు ( వార్త -కల్లూరు)మందడపు ఆశోక్( వార్త - పెనుబల్లి) వంగ షణ్ముఖ (పెనుబల్లి) హబీబ్(కల్లూరు)రామ్ ప్రసాద్ ( ఆదాబ్ హైదరబాద్) నూనె శ్రీనివాసరావు (స్టూడియో ఎన్).జోలపల్లి శ్రీనివాస్ ( మహా టివి) సహాయ కార్యదర్శులు జిల్లెల శ్రీను యం,డి రఫీ (జై తెలంగాణ టి.వి) బేతి ఆనంద్ (జీ టీవీ)కార్యవర్గ సభ్యులుగా ఎం.డి మెహరజ్ ( మెట్రో టీవీ) . ఎం.డి మున్వర్ (టి 24 ఆశోక్ ( పి టివి )

# మార్చి 9న రవన్న 7వ వర్థంతి సభ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మార్చి 9నసీపీఐ ఎం ఎల్ ప్రజాపంథా ఆధ్వర్యములో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్ర బోస్ 7వ వర్ధంతి సభ పోస్టరవిష్కరణ ఆదివారంతిరుమలాయపాలెం మండలం పిండిప్రోలులో రాయల వెంకటనారాయణ భవనంలో చేశారు.పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం లో పార్టీ జిల్లా నాయకులు ఆర్ శివలింగం ప్రసంగిస్తూ దోపిడీ సమాజం పోయి సమసమాజ స్థాపన జరగాలని 40ఏండ్లు అలుపెరగని పోరాటం చేశానన్నారు.అజ్ఞాతావాసం గడిపి ప్రజలలో పనిచేశాడన్నారు. దేశంలోప్రజాదనాన్ని అదానికి దోచిపెట్టిన విషయాన్ని హిండెన్ బర్గ్, బి బి సి బట్టపెడితే వాళ్ళ గొంతు నొక్కుతూన్నాడన్నారు. మోడీ పిండిప్రోలులో రవన్న వర్థంతి ఉదయం 9గం కూ సభను నిర్వహిస్తున్నామన్నారు.డివిజన్ కార్యదర్శి సి వై పుల్లయ్య, మండల కార్యదర్శి కమ్మకోమటి నాగేశ్వరరావు, నాయకులు ఎడ్లపల్లి నవీన్, పుసులూరిపుల్లయ్య, పోలేపొంగు ఉప్పలయ్య, పులుగుజ్జు వెంకటస్వామి, నామా అప్పారావు, గొడుగు విజయ్, చుంచు ఎల్లయ్య ఆరెంపల వెంకన్న,బానోత్ శంకర్,రాయిండ్ల చిరంజీవి, దొడ్డా వెంకన్న సోమన పల్లి వెంకటేశ్వర్లు, కె భారతమ్మ, కె జయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన మెగా జాబ్ మేళా

## సక్సెస్ చేసిన అందరికీ కృతజ్ఞతలు.. విజయ ఇంజనీరింగ్ కాలెజి వైస్ చైర్ పర్సన్ పారుపల్లి విజయలక్ష్మి కిరణ్ కుమార్



**కొణిజర్ల, మార్చి05, కెరటం న్యూస్**

శనివారం విజయ ఇంజనీరింగ్ కాలేజీలో జేఎన్ టీ యూ హెచ్ తో పాటు సుమారు 30కి పైగా ప్రముఖ కంపెనీల ఆద్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా ఇంజనీరింగ్, ఫార్మసి, ఎంబీఏ, తదితర విభాగాల్లో ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిందని విజయ ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి కిరణ్ కుమార్ అన్నారు. ఆదివారం విజయ ఇంజనీరింగ్ కాలేజీలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపాల్ డా.జి. జాన్ బాబు తో కలిసి వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి కిరణ్ కుమార్ మాట్లాడారు. ఇ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఐటీ, ఫార్మా, మెనెజ్ మెంట్, బ్యాంకింగ్, తదితర కంపెనీలు ఖమ్మం జాబ్ మేళాకు తరలి రావడం హర్షించదగిన విషయమన్నారు. జాబ్ మేళాకు వివిధ ప్రాంతాల నుండి 3200కు పైగా విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఇంటర్వ్యూలు పూర్తయిన వెంటనే 170 మందికి జాబ్ ఆఫర్ లెటర్స్ అందజేశారనీ, మిగిలిన వారికి సోమవారం నుండి జాబ్ ఆఫర్ లెటర్స్ అందజేస్తామన్నారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి, ముఖ్యంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారికి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గారికి, పలువురు ప్రముఖులకు, మీడియా మిత్రులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

# అంకమ్మ తల్లి జాతరలో పాల్గొని పూజలు నిర్వహించిన మల్లు నందిని విక్రమార్క



**మధిర, కెరటం న్యూస్**

మధిర మండలం. దెందుకురు గ్రామంలో అంకమ్మ తల్లి జాతర లో అంకమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి రాష్ట్రం లోని ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలని ఆ అంకమ్మతల్లిని పూజించిన తెలంగాణ రాష్ట్ర సిఎల్పీ లీడర్, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, సొసైటీ డైరెక్టర్ కోట వెంకట కృష్ణ గ్రామ సర్పంచ్ లికోట విజయశాంతి, స్వాతంత్ర సమరయోధులు దమ్మల పాటి రోశమ్మ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు ,జిల్లా నాయకులు కర్లపూడి అప్పారావు,కర్లపూడి వాసు, రాజకొండ అరుణ,ఉట్ల రాంబాబు, భూక్య శ్రీకాంత్, యడలపల్లి నాగయ్య, ఐతం ప్రసాద్, ఐతం రామయ్య (పెద్దకాపు), పెద్దగొల్ల నర్సింగ్ నాగ్గయ్య, యడ్లపల్లి వెంకటకృష్ణ, భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోని అధికారులు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రఘునాథపాలెం మండలం కోయచేలక రెవిన్యూ సర్వేనెంబర్ 192, రఘునాథ పాలెం రెవెన్యూ సర్వేనెంబర్ 30 లలో, యదేచ్ఛగా ప్రభుత్వ భూములను నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమించుకొని అమ్ముకుంటున్నా, ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు గా ఉంటున్నారు, ఇది ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారం లాగా, ప్రభుత్వ భూముల ను అమ్ముకొని, ఆర్థికంగా లబ్ధి పొందుతున్నారు. రఘునాథపాలెం శివాయిగూడెం, మరియు పువ్వాడ ఉదయ నగర్ ప్రాంతాలలో, గల స్థానిక ప్రజా ప్రతినిధులు అధికార పార్టీ అండతో, అధికారులను, అనేక రకాలుగా ప్రలోభాలు పెట్టి, ఈ, భూధందాన్ని యదేచ్ఛగా నడిపిస్తున్నారు, ఇట్టి విషయంపై, ఖమ్మం జిల్లా పరిపాలన అధికారి గారికి, మరియు కమిషనర్ ఆఫ్ పోలీస్ గారికి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా, కమిటీ ఆధ్వర్యంలో పలు దఫాలుగా, వినతి పత్రాలు సమర్పించినా, ఇప్పటివరకు, ఎటువంటి ఫలితం లేకపోగా, భూ అక్రమాలు యధాతధంగా కొనసాగుతున్నాయి.

ఇట్టి సమస్యలపై తక్షణమే జిల్లా కలెక్టర్ గారు స్పందించి, వ్యక్తిగతంగా భూ అక్రమాలు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి, విచారణ జరిపి, భూదందాలను అరికట్టి, సంబంధిత బాధ్యులపై, చట్టపర్యమైన, కఠిన చర్యలు తీసుకోవాలని, ఖమ్మం జిల్లా ఐక్యవేదిక,కమిటీ డిమాండ్ చేస్తుంది.

ఇట్టి సమస్యలు తక్షణమే పరిష్కారం కాని ఎడల, దశల వారి ఉద్యమాలు చేసి ఇట్టి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు, ఐక్యవేదిక తన వంతు పాత్రని క్రియాశీలకంగా పోషిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కెవి కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య, కొ కన్వీనర్లు బానోత్ బద్రునాయక్, షేక్ అబ్దుల్ రహమాన్, పెరుగు వెంకటరమణ, నజీమ, ఐక్యవేదిక నాయకులు సంజీవరావు, షేక్ మస్తాన్, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, దాసరి శ్రీను, అఖిల్ ,సోమరాజు, ఉపేంద్ర నాయక్, రమ్య, చంద్రశ్రీ,శంకర్, గాదరి బాబు, జింగిపల్లి రవి చింతపల్లి వెంకటేశ్వర్లు, నాగలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.